01ATP13F_01ATP13F.qxd 13-08-2025 PM 11:11 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 14 ఆగష్టు 2025 పేజీలు : 04


# గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం వలనే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం





మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి , రైతులతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం చేసిన చేసిన ఆర్థిక అసమానతల వలనే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఉపాధి హామీ అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి అధికారులు ఉపాధి సిబ్బంది తో నిర్వహించిన సమీక్ష సమావేశం లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయిందని అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమం ,అభివృ ద్ధి కార్యక్ర్రమాలను రాష్ట్రంలో దిగ్విజయంగా కొనసాగిస్తుం దని తెలిపారు. 2014 నుంచి 2022 వరకు పుట్టపర్తి నియోజవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు సంబంధి ంచిన రూ.1కోటి 30 లక్షల 65 వేలు నిధులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మంచి తీర్పుతో అనేక సంక్షేమ పథకా లను అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు నాయ కత్వంలో చేపట్టినట్లు గుర్తు చేశారు. గత వైసిపి ప్రభు త్వంలో దశల వారీగా పేదలకు ఇస్తున్న రూ.3000 పెన్షన్ కూటమి ప్రభు త్వం అధికారం లోకి రాగానే ఒకేసారి రూ.4వేలకు పెంపు చేయడంతో రాష్ట్రంలో ఒకేరోజు రూ 4400 కోట్లు 65లక్షల కుటుంబాలకు సూర్యస్తమం లోపు పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ 8700 కోట్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ప్రభుత్వం జమ చేసినట్లు గుర్తు చేశారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథ కం ద్వారా 46 లక్షల మందికి పైగా రైతులకు రూ.2,342 .92 కోట్లు నిధులు మంజూరు చేసి నట్లు తెలిపారు. పుట్టపర్తి నియో జకవర్గంలో 44 వేల మంది రైతులకు రూ.30 కోట్లకు పైగా అన్నదా త సుఖీ భవ డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ప్రజ లకు మంచి చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును ,కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తుపె ట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడు తూ,ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో మంచి ఆలోచన చేసి కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వంలో నిలిచి పోయిన పెండింగ్ బిల్లులను మంజూరు చేశారని పేర్కొన్నారు. పుట్ట పర్తి నియోజ వర్గంలో నిలిచిపోయిన రూ.1.30 కోట్ల నిధులు మంజూరు చేసి ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమం అభివృద్ధి కార్యక్ర

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారులు సిబ్బంది పలువురు రైతులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి...

## ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 15న జరిగే 79 వ భారతస్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఏ .ఆర్. ఏ ఎస్ పి ఇలియాజ్ బాషా,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం పోలీస్ పెరేడ్ మైదానం లోజరిగేకార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పనులనుపరిశీలించారు. తొలుత పోలీసు కవాతు తదితర రిహార్సల్స్ లో పాల్గొన్నారు. అలాగే మైదానంలో ఇప్పటివరకు జరుగుతున్న పనుల గురించి అధికారుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు శుక్రవారం ఉదయం 9 02 గంటలకు మన జిల్లావాసి అయిన రాష్ట్ర ఆర్థిక ,ప్రణాళిక, వాణిజ్యపన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి మాన్యశ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొని జాతీయ పతాకావిష్కరణ ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జ్ కలెక్టర్ కోరారు. ఈ నేపథ్యంలో వేడుకలకు సంబంధించి పకడ్బందీగా అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా రేపటిలోగా పూర్తి చేయాలని సంబంధిత



పోలీస్ పెరేడ్ మైదానం పరిశీలన చేస్తున్న ఇన్చార్జి కలెక్టర్

అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా దేశభక్తి ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు . అలాగే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందువేదిక అలంకరణ, పోలీస్, ఎన్ .సి.సి. హోంగార్డుల పెరేడ్ నిర్వహణ, జాతీయ పతాకావిష్కరణ ఏర్పాటు చర్యలు, ప్రోటోకాల్, పోలీసు బందోబస్తు అంశాలపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆహ్వాన పత్రికల పంపిణీ, నిరంతర విద్యుత్ సరఫరా, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య పనులు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ స్థలం ఏర్పాటు, బారి కేడింగ్, మొబైల్ టాయిలెట్ల ఏర్పాట్లు, వైద్య ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు, పి.టి.సి. బ్యాండ్ ఏర్పాటు ,విశిష్ట సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాల ప్రదానం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున, డి ఐ పి ఆర్ ఓ బాల కొండయ్య, హౌసింగ్ పిడిశైలజ,డీఎస్ఓవెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఈ ఈ రమేష్ డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారిఉమామహేశ్వరమ్మ, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్,ఏపీఎంఐపీ పిడీ రఘునాథ్ రెడ్డి ,తహసీల్దార్లు హరికుమార్, మోహన్ రావు, మహబూబ్ భాష, ఆర్ట్స్ కళాశాల ఎన్ సి సి మరియు డా. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు కూటమి ప్రభుత్వంకు వంత పాడుతున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పరిస్థితి ఏంటి..?

**- గత ప్రభుత్వంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్‌లపై కేసులు పెట్టారు.. ఇప్పుడు చేస్తున్నది ఏమిటి..?**

**- అనంతపురం ఎమ్మెల్యే అడ్డు అదుపు లేకుండా కబ్జాలు చేస్తున్నారు ఎమ్మెల్యే పై చర్యలేవి? - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం**

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో పనిచేసే కొందరు అధికారులు, ప్రజా ప్రతిథులు అడ్డు అదుపు లేకుండా పనిచేస్తున్నారని, గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్ లపై ఇప్పుడు కేసులు పెట్టారని విషయాన్ని గుర్తు పెట్టుకోకుండా ఇప్పుడు కూటమీ ప్రభుత్వంలో కొందరు అధికారులు అదే రూట్లో వ్యవహారిం చడంలో అర్థం ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వంలో పనిచేసే అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు చట్టానికి అతీతులుగా పనిచేస్తున్నారని వీరి మూలంగా రాష్ట్ర ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు, ఆ క్రమలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆయన విమర్శించారు. బుధవారం అనంతపురంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1952 నుండి అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంతోమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదే శం పార్టీల మహనీయులు గెలుపొందారని వారంతా అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి బాటలు వేశారని అయితే కూటమి ప్రభుత్వంలో గెలిచిన అనంతపురం ఎమ్మెల్యే బరితెగించారని కబ్జాలు, రౌడీయిజం, ధగాకోరుకు పాల్పడే వాటికి పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నగరం లో పేదలు, మధ్యతరగతి ప్రజలు జీవించే హక్కు కూడా కోల్పోతున్నారని ఆందోళన చెందారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులమంటూ చెప్పుకుని, పబ్లిక్‌గా దందాలు చేస్తూ భూకబ్జాలు చేస్తూ భయాందోళనలు రేకెత్తిస్తున్నారని దీనికి పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన ఐఏఎస్, ఐపీఎస్‌లు ఎక్కడున్నారని నిలదీశారు. సుపరిపాలన తొలి అడుగు అంటూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే తొలి ఏడాదిలోనే అనంతపురంలో కబ్జాలు దందాలు చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పక్షానికి వంతుపాడి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఆరుగురు ఐపీఎస్‌లు కేసులు ఎదుర్కొంటున్నారని డిజి ర్యాంకు ఆరు మంది అధికారులు జైలుకెళ్లడం బాధగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అధికార పక్షానికి వంతు పాడుతున్న ఐఏఎస్, ఐపీఎస్‌లు జ్ఞానోదయం కలిగి చట్టానికి దగ్గరగా పనిచేయాలని సూచించారు. చంద్రబాబు నాయుడు వైఖరిలో మార్పు రాకపోతే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు లోకల్, నాన్ లోకల్ అంటూ కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం బాధాకరమని దీనికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. పి4 పథకంతో పేదలను ధనవంతులుగా చేస్తా అంటూ చంద్రబాబు అభివృద్ధిని అటకెక్కించారని, బనకచర్ల పేరుతో 82 వేల కోట్లు అప్పు చేయడానికి సిద్ధమయ్యాడన్నారు.

**రాయలసీమపోలవరం ప్రాజెక్టులు నిర్మాణం ముందుకు సాగడం లేదు :**

రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు 1995 నుంచి ముందుకు సాగడం లేదని వాటన్నింటిని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వాటిని పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై రామకృష్ణ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. అదేవిధంగా పోలవరం ఎత్తు తగ్గిస్తూ ముందుకు సాగడం భావం కాదన్నారు. పోలవరం ఎత్తు తగ్గడం వల్ల సాగు నీరు, విద్యుత్ సరఫరా తగ్గుతుందని ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టానికి గుర్తుంది రామకృష్ణ తెలిపారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ భూములు, మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడంతో పాటు టూరిజాన్ని మొత్తం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి తీసుకెళుతున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్లు రామకృష్ణ తెలిపారు. మిట్టల్ కంపెనీకు ఎందుకు వంతు పాడుతున్నారని ప్రశ్నించారు. కరెంటు చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలను వంద శాతం అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో సంక్షోభంలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. ఈ అంశాలన్నింటిపైనా ఈ నెల 2324 తేదీలలో ఒంగోలు పట్టణంలో జరిగే రాష్ట్ర ప్రతినిధుల మహాసభల్లో కూలంకషంగా చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని రామకృష్ణ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ సభ్యులు అక్కినేని వనిజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జునలు పాల్గొన్నారు.

# నేడు అనంతపురానికి మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

**వైయస్సార్సీపీ యువనేత వై. ప్రణయ్ రెడ్డి వివాహానికి హాజరు కానున్న వైయస్ఆర్సీపీ అధినేత**



బుధవారం రాత్రి ఇంద్రప్రస్థలో జరిగిన వైఎస్ఆర్సిపి యువనేత వై. ప్రణయ్ రెడ్డి సాయి రోహితల రిసెప్షన్ వేడుక దృశ్యం



ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గురువారం ఉదయం అనంతపురం రానున్నారు. అనంత పురంలోని ఇంద్రప్రస్థ జిఎంఆర్ గ్రౌండ్స్ లో జరుగనున్న రాకెట్ల వై. నారాయణరెడ్డి మనవడు, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు, వైయస్సార్సీపి యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ వై.ప్రణయ్ రెడ్డి వివాహానికి హాజరుకానున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. వివాహ మహోత్సవానికి మాజీ సీఎం, మిగతా 4 లో...

# నిధులు మింగారు..గుటకలేస్తున్నారు..!

**- సర్పంచి చెక్‌పవర్ రద్దుకు వార్డు సభ్యుల ప్రయత్నాలు..? - ఆసక్తికరంగా మారనున్న పంచాయతీ గ్రామసభ..!**





యాడికి మేజర్ పంచాయతీ ముఖచిత్రం, మూలకారకుడని చెబుతున్న లక్ష్మేంద్రతో చర్చిస్తున్న సర్పంచి, ఈవోఆర్డీ

**తాడిపత్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నిధుల దుర్వినియోగంతో నిర్వీర్యంగా మారిన యాడికి పంచాయతీ అభివృద్ధిపై నీలినీడలు కమ్ముకున్నాయి. నిధుల స్వాహా మరిగిన అధికారులు, సిబ్బంది తీరుతో నిర్వహణ భారం పెరిగి యాడికి పంచాయతీ నీరసించి పోతోంది. యాడికి మేజర్ పంచాయతీలో భాగమైన యాడికి పట్టణంలో మురుగు కాలువల నిర్వహణ, బహిరంగ ప్రదేశాల్లోని పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారింది. ఎవరికి ఎవరు జవాబుదారో. .ప్రజలకు ఎవరు సమాధానమిస్తారో తెలియని గందరగోళ పరిస్థితి యాడికి పంచాయతీలో నెలకొంది. ఈ దుస్థితికి కారణం సమన్వయం కోల్పోయిన పాలకవర్గం, ఈవోల అవినీతి, సిబ్బంది జవాబులేని తనం, దళారులు, నాయకుల దోపిడీయేనని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కదారి పడుతున్న పంచాయతీ నిధుల గురించి అడిగే నాథుడే లేకపోవడంతో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా పరిస్థితి మారింది.

ఆరు నెలలకు ఒకటి చొప్పున రెండు, గాంధీ జయంతిన ఒకటి, అంబేద్కర్ జయంతిన ఒకటి చొప్పున ఏటా 4 గ్రామసభలు జరగాల్సి ఉండగా ఏడాదికి ఒకటి కూడా సజావుగా నిర్వహించలేని పరిస్థితికి యాడికి పంచాయతీ చేరుకుంది. ఇటీవల రూ. లక్షలాది 15వ ఆర్థిక సంఘం నిధులు మింగిన దొరలు ఉన్నతాధికారులకు చేరుతున్న ఫిర్యాదులతో గుటకలేస్తున్నారు. దీనికి తోడు రేపో మాపో నిర్వహించనున్న గ్రామసభలో 20 మంది వార్డు సభ్యులకు గానూ మెజారిటీ సభ్యులు నిధుల దుర్వినియోగంపై అధికారులను నిలదీసేందుకు, నిధుల దుర్వినియోగంపై పట్టింపులేకుండా వ్యవహరించిన సర్పంచి చెక్‌పవర్ రద్దు చేయాలని తీర్మానం చేసి కలెక్టర్‌కు విన్నవించేందుకు ఉప సర్పంచి కాసా చంద్ర మోహన్ సిద్ధమవుతున్నట్లు చర్చ సాగుతోంది.

**ఃదాటవేత ధోరణితో దాటేస్తున్నారు..!**



అవకతవకల కారణంగా అధికారులు ఆసక్తి చూపకపోవడంతో ఖాళీగా ఉన్న ఈవో స్థానం

యాడికి పంచాయతీలో నిధుల గోల్‌మాల్ జరిగిందని ఫిర్యాదులు వెల్లువెత్తడం, వివిధ పత్రికల్లో పలు కథనాలు వెలువడటం,అధికారులు పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో పారదర్శకత పరిహాసమవుతోంది. ప్రధానంగా నిధుల దుర్వినియోగంలో పూర్వ ఈఓ అశ్వర్థ నాయుడు, జూనియర్ సహాయకులు లక్ష్మేంద్ర మీద తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అవక తవలకు యాడికి ఈవో స్థానం ప్రత్యక్ష సాక్షిగా మిగలడంతో ఈ స్థానాన్ని భర్తీ చేయడానికి ఏ అధికారి ముందుకు రావడంలేదు. ప్రస్తుత ఈవోఆర్డీ కూడా యాడికి ఈవోగా బాధ్యతలు నిర్వర్తించడానికి వెనుకంజ వేస్తుండటం, పంచా యతీ రికార్డులు నేటికీ ఆమెకు అందజేయక పోవడం అవకతవకలకు అద్దం పడుతోంది. నిధుల దుర్వినియోగం బట్టబయలు కావడంతో వైద్యసెలవుల పేరుతో విధులకు దూరంగా ఉన్న లక్ష్మేంద్ర విధులకు తిరిగి హాజరైతే అన్ని విషయాలు వెల్లడిస్తామని చెప్పిన పూర్వ ఈఓ అశ్వర్థనాయుడు, సర్పంచి అనురాధ, ఈవోఆర్డీ శశికళ తదితరులు లక్ష్మేంద్రకు మరో రెండు రోజులు గడువు కావాలంట అని దాటవేత ధోరణిని అవలంబిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. దళారుల పేరుతో నిధులు మళ్లించి స్వాహా చేసినట్లు, క్షేత్రస్థాయిలో పనులు ఎక్కడ జరిగాయో అధికారులకే తెలియవన్నట్లు వ్యవహారం నడుస్తోంది. దీనిపై సీపీఐ నాయకులు జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడం, ఈ ఆరోపణలపై విచారించమని ఈఓఆర్డీని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించడం, ప్రత్యేకంగా విచారణాధికారిని నియమించమని డీపీఓను ఈవోఆర్డీ కోరడం చూస్తుంటే అవకతవకలు ఓ స్థాయిని మించి జరిగాయని, అవి ఇప్పట్లో తేలేలా లేవని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**ఃజూనియర్ సహాయకుని అడ్డగోలు సమాధానాలు..!**

ఇటీవల సర్పంచి అనురాధ, ఈవోఆర్డీ శశికళ ఎదుట హాజరైన జూనియర్ సహాయకుడు లక్ష్మేంద్రను బిల్లుల విషయం ప్రస్తావించగా ఇంకా కొన్ని వివరాలు రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉందని, రెండు రోజులు గడువు కావాలని తెలపడం గమనార్హం. పంచాయతీ పనులకు ఏ మాత్రం సంబంధంలేని, స్థానికులు కూడా కాని కమ్మరి హేమంత్‌కుమార్ పేరున రూ. 8.38 లక్షలు, నల్లారి సూర్య నారాయణ పేరున రూ. 3.04 లక్షలు వారి ఖాతాల్లో ఎలా జమచేశారని అడిగితే పిన్నేపల్లికి చెందిన హేమాద్రి పేరు బదులు హేమంత్‌కుమార్ అని, లక్ష్మినారాయణ పేరు బదులు సూర్యనారాయణ అని పొరపాటున పడిందని పేర్కొనడం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే పేర్లు పొరపాటు పడినా వారి ఖాతా నంబర్లు ఎలా మారుతాయని ప్రశ్నించగా డబుల్ ఎంట్రీ జరిగిందని, వారితో తిరిగి పంచాయతీ ఖాతాకు జమచేశామని లక్ష్మేంద్ర పేర్కొనడం విశేషం. తిరిగి చెల్లించినట్లు ఆధారాలు చూపమంటే సెలవుల్లో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ వద్ద ఉన్నాయని దాటవేయడం గమనార్హం. ఈ గడ్డు పరిస్థితి నుంచి బయట పడటానికి, రాజకీయ ప్రాబల్యం ప్రయోగించడానికి పంచాయతీ ప్రజాప్రతినిధి, జూనియర్ సహాయకుడు రాయలచెరువులోని ఓ మాజీ ప్రజాప్రతినిధిని బుధవారం సంప్రదించడం కొసమెరుపు.

# దేశ సమైక్యతను ప్రపంచానికి చాటిచెబుదాం

**- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి - తిరంగా ర్యాలీ సభలో ఎమ్మెల్యేలు జయరాం, పార్థసారథి**

గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారతదేశ సమైక్యతను ప్రపంచానికి చాటి చెబుదామని గుంతకల్లు, ఆదోని ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, డాక్టర్ పార్థసారథిలు అన్నారు. కులమ తాలకు అతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలన్నారు. 79వ స్వా తంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పట్టణంలోని రైల్వే గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ అజంతా సర్కిల్ వరకు సాగింది. విద్యార్థినీ, విద్యార్థులు, కూటమి నాయకులు జాతీయ జెం డాను చేతపట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజంతా సర్కిల్ వద్ద తిరంగా ర్యాలీ పట్టణ ఇన్‌చార్జ్ కొలిమి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభనుద్దేశించి వారు మాట్లాడుతూ కులమతా లను సమానంగా గౌరవించే ఏకైక దేశం భారతదేశమన్నారు. ఎంతోమంది ప్రా ణాలర్పించి దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టారని గుర్తు చేశారు. ప్రతి ఇం టిపై జాతీయ జెండాను ఎగుర వేసి దేశభక్తిని చాటాలని కోరారు. అత్యు త్తమ దేశం కోసం ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ర్యాలీ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరు డు గుమ్మనూరు





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బహిరంగసభలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు బోయ గుణశేఖర్, మండల అధ్యక్షుడు బండారు రామన్న చౌదరి, టిడిపి డాక్టర్ సెల్ అధ్యక్షు రాలు పత్తి హిమబిందు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మం జుల వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు కొలిమి శేకన్న, హరిహరనాథ్, పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, వాసం రవిబాబు, మైనార్టీ నాయకులు ఫజులు, సద్దాంహు స్సేన్, సింగల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, నాయకులు హనుమం తు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అంటే క్యాష్ పెయిడ్ ఇమ్మీడియట్లీ పార్టీగా మారిపోయింది

**- 23 వేల మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తారా - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యలపై టిడిపి నాయకుల ఆగ్రహం - మహాసభలకు చందాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఆరోపణలు చేస్తారా..?**

**- త్వరలోనే సిపిఐ భూ ఆక్రమణలు, సెటిల్మెంట్ల బండారాన్ని బయటపెడుతాం**

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో**

సిపిఐ అంటే భారత కమ్యూనిస్టు పార్టీ అనే అర్థం మారిపోయిందని, ఇప్పుడు ఆ పార్టీని క్యాష్ పెయిడ్ ఇమ్మీడియట్లీగా చూస్తున్నారని అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి నేత కరీంలు మీడియాతో మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేస్తున్న వ్యాఖ్యల మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కమ్యూనిస్టు పార్టీ అంటే ఒక విలువలతో కూడిన పార్టీగా ఉండేదని, కానీ ఇప్పుడు కొందరు నాయకులు ఆ అర్థాన్ని మార్చేస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 23 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన దగ్గుపాటి ప్రసాద్‌పై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారన్నారు. మీకు ఎవరు స్క్రిప్ట్ రాసిస్తే ఇది మాట్లాడుతున్నారో చెప్పాలన్నారు. భూ ఆక్రమణలు, వసూళ్లు, చికెన్ షాపుల్లో కమీషన్లు అంటూ మాట్లాడుతున్నారని అయితే వీటిలో ఏ ఒక్కదానికైనా మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

నగరంలో జరుగుతున్న మహాసభలకు చందాలు ఇవ్వలేదన్న కారణంతోనే ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. మీరు ఇలాంటి చర్యలు మానుకోకపోతే డిపాజిట్లు సంగతి పక్కన పెడితే కనీసం ఒక్క ఓటు కూడా రాదన్నారు. కొంతమంది అవుట్ డేటెడ్ పొలిటిషన్లంతా కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటిని టార్గెట్ చేశారన్నారు. నగరంలో ఆయన చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరంతా ఎక్కడికి వెళ్లారని... అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురించి ఏ రోజైనా మాట్లాడారా అంటూ నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీలాంటి వారికి మాట్లాడే స్వేచ్ఛ కల్పించారని.. కానీ మా పైనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో సిపిఐని అడ్డం పెట్టుకొని మీ పార్టీ నాయకులు చేస్తున్న భూ అక్రమాల బండారాన్ని త్వరలోనే బయటపెడతామన్నారు. చంద్రబాబు తో పాటు మా పార్టీ ఎమ్మెల్యేల గురించి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

బ్రహ్మసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త


విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చెలిమేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు తెలిపారు. బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని విద్యుత్ అధికారి కార్యాలయం వద్ద కాలనీవాసులు బయట చేయించారు. ఎన్నో ఏళ్ల క్రింద ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని, కరెంటు వైర్లు డ్యామేజ్ అయ్యి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అన్నారు . ఇటీవలే వర్షం కురవడంతో విద్యుత్ తీగలు తెగి పడటంతో ఓ పెంపుడు కుక్క మృత్యువాత పడిందని వాపోయారు. ఆ సమయంలో ప్రజలు ఎవరు ఇళ్లల్లో నుంచి బయటకు రాకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు . చెలి మేడిపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల విద్యుత్ అధికారి కార్యాలయం కు వస్తే...అధికారులు మధ్యాహ్నం 1.00 అయిన కార్యాలయంకు రాకపోవడంతో వెను తిరిగారు.

## ఆర్‌డిటిఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయాలని ర్యాలీ

బ్రహ్మసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త


తహసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు ప్రజలు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతపురం జిల్లా కామదేనువైన పేద ప్రజల ఆరోగ్యాలు కాపాడే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఎఫ్ సిఆర్ఎ ప్రభుత్వం రెన్యూవల్ చేయక పోవడంతో ఆర్‌డిటి సంస్థ అనంతపురం కు దూరం అవుతుందన్న నినాదాలతో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద మానవహారంగా నిరసన తెలిపి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన తరువాత తాసిల్దార్ సుమతికి ఆర్‌డిటి ఎఫ్ఆర్‌సి రెన్యువల్ పై తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో చెలమేపల్లి నుండి పెద్ద ఎత్తున మహిళలు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు


నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరెహాళ్ ఆగస్టు 13 ప్రభాతవార్త


వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. బుధవారం అయన రాయదుర్గం పట్టణంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, ట్రాక్టర్ తిప్పేస్వామి, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య మిత్రులతో కలసి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు తెలిపారు. గౌని మహేష్ రెడ్డి, మీనాక్షి దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం 74 ఉద్దేహాళ్ వద్ద ఉన్న శ్రీ మద్దానిశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు, వినయశ్రీ, రమేష్ రెడ్డి లను ఆశీర్వదించారు. అనంతరం కెంచానపల్లి వారి కళ్యాణ ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణం చిందనూరు కళ్యాణమండపం లో జరిగిన నాగలక్ష్మి, ఆనంద్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. అనంతరం సుశీలమ్మ, పాలనాయక ల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు సంజన, ప్రవీణ్ కుమార్ లను ఆశీర్వదించారు. అనంతపురం కేడిమి నాగరాజు, రుక్మిణి దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు కావ్య, రాజేష్ లను దీవించి వివాహశుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, సివిల్ సప్లై ఉద్యోగి గొల్ల కుమార్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా తిరంగా ర్యాలీ

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి రాజీవ్ సర్కిల్, గాంధీ సర్కిల్ మీదుగా ర్యాలీ కొనసాగింది. భారత్ మాతాకీ జై అంటూ జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పాలమూరి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిసి వెంకప్ప, జిల్లా కార్యధర్శులు, మండల, పట్టణ ఇన్‌చార్జ్‌లు బలక నారాయణరెడ్డి, కవిత శర్మ, నురాన్, అసన్‌బాష, డిబి రంగరాజు, బావిగడ్డ ఓబులయ్య, ఒబిసి మోర్చా వీరోసిరావు, గుంతకల్లు అసెంబ్లీ కో కన్వీనర్ అదినేని రామాంజనేయులు, మాజీ చేనేత సెల్ కన్వీనర్ కుంటిమల మనోహర్, మాజీ పట్టణ అధ్యక్షుడు మూలింటి బాలకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కిసాన్ జిల్లా కార్యదర్శి పాలమూరి బాబయ్య, రాయల్, బిజెపి మహిళా పట్టణ అధ్యక్షురాలు కె. హేమలత, మాజీ జిల్లా కార్యాదర్శి ఆకుల శ్రీనివాసులు, కరింబాష, హాజిబాష, చెన్నయ్య, జెఎం మాణిక్యం, రొయ్యల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## అధ్వానంగా పారిశుధ్యం


కొడికొండ గ్రామంలో రోడ్డు పైనే ప్రవహిస్తున్న మురుగునీరు

-చిలమత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త


వడ్డిపల్లి గ్రామంలో పాచిపట్టిన రోడ్డు

మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. డ్రైనేజీలు లేకపోవడం.. ఉన్నా పూడికతీతకు నోచుకోక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 12 పంచాయతీలు వున్నాయి. వాటి పరిధిలోని డ్రైనేజీలపై పర్యవేక్షణ లేక గత వారం రోజుల నుండి వర్షానికి రోడ్లపై మురుగునీరు అక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మరికొన్ని పంచాయతీల్లోని ఎస్‌సి కాలనీల్లో అసలు మురుగు కాలువలనే నిర్మించలేదు. ప్రతి పంచాయతీలో మురుగు నీటి కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నా సంబంధిత అధికారులు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించామని, ఇంకా మంజూరు కాలేదని చెబుతున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచుతున్నామని, కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం ఊదరగొడుతోంది. కానీ గ్రామాల్లోని పరిస్థితి చూస్తే పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదని, రోడ్లపై నిలిచిన మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని, సచివాలయాలకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకుని రోగాల బారిన పడకుండా రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

చిలమత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఉపాధి హామీ పథకంలో కూలీలకు పెండింగ్‌లో వున్న బిల్లులను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఉపాధి హామీ పథకం పిడి కార్యాలయంలో హెచ్‌ఆర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరులో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు

-చిలమత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆధార్ సెంటర్ గత 4 నెలలుగా మూతపడడంతో చిన్న పిల్లలకు వేలిముద్రలు, తదితర ఆధార్ అప్‌డేట్ అవసరమైన ప్రజలకు ఇబ్బందులు తీవ్రతరమయ్యాయి. టేకులోడు సచివాలయంలో ప్రింట్-స్కానర్ పనిచేయకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. 5 సంవత్సరాలు నిండిన పిల్లల కెవైసి తప్పనిసరి కావడంతో, తల్లిదండ్రులు చిన్నారులను ద్విచక్రవాహనాలపై గోరంట్ల, బుదిలి, హిందూపురం సెంటర్లకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుదూర ప్రయాణం, సమయం, ఖర్చుతో విసిగిపోయిన వారు మండలంలో తక్షణం ఆధార్ కేంద్రం పునఃప్రారంభించాలని లేదా ప్రైవేట్ ఆధార్ ఆపరేటర్లకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపిడిఓ రమణమూర్తి స్పందిస్తూ చిలమత్తూరు, కోడూరు సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

## ఉపాధి బిల్లులు చెల్లించాలనీ వ్యవసాయ కార్మిక సంఘం వినతి.

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త


వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ సంఘం నాయకులు.

ఎంజిఎన్‌ఆర్జీ ఎస్ పథకం కింద పని చేస్తున్న ఉపాధి కూలీలకు బకాయి ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం హెచ్‌ఆర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తుంటే గత పది వారాల నుంచి బిల్లులు మంజూరు కాక ఇబ్బందులకు గురి అవుతున్నారని ,ఓ పక్క ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు వేతనాలు పెంచామని చెప్పు అదే అమరులకు రాలేదని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం వివరిస్తున్నారని తక్షణమే బిల్లులు చెల్లించి పనిముట్లు ఇవ్వాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్ అధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి పుట్టపర్తి సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

కనేకల్లు ఆగస్టు 13 ప్రభాతవార్త



శ్రావణ బుధవారం పూజలు అందుకున్న అయ్యప్ప స్వామి

కనేకల్లు మండల కేంద్రం చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు స్వామివారికి శ్రావణమాసం బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వినయ్ స్వామి తెలిపారు. ఉదయాన్నే గంగపూజ నెయ్యి అభిషేకం బస్మాభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు అనంతరం సాయంకాలం స్వామివారి ఉత్సవమూర్తిని గుడి చుట్టూ మేళా తాళాలతో మంత్ర ఉచ్చరణ మద్య స్వామివారిని ప్రాకార ఉత్సవం నిర్వహించారు అనంతరం స్వామి వారి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందించారు.

## కమీషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న గవిమఠం మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

### -విలేఖరుల సమావేశంలో గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులను చూపుతున్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నటువంటి గవిమఠ సంస్థానం మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి డిమాండ్ చేశారు. ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ గవిమఠానికి చెందిన కర్నాటక రాష్ట్రంలోని భూములను చూసుకోవడానికిగాను ఉత్తరాధికారికు గౌరవ వేతనం అందించాలని దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ గత 2017 అక్టోబర్ 17వ తేదీన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గతంలో గవిమఠం పీఠాధిపతి పిర్యాదు మేరకు తన గౌరవ వేతనాన్ని ఏపీ ప్రిన్సిపల్ సెక్రెటరీ నిలుపుదల చేస్తూ కమీషనర్‌ను ఆదేశించారన్నారు. ఆపై తాను ప్రిన్సిపల్ సెక్రెటరీ, మఠం పీఠాధిపతి, దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్, మఠం మేనేజర్‌పై హైకోర్టులో రిట్ (ఆర్.పి.నంబర్ 6951/19) పిటీషన్ నందు పార్టీగా చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాన్ని సెటసైడ్ చేయాలని (పక్కన పెట్టాలని) కేసు వేయడం జరిగిందన్నారు. దీంతో హైకోర్టు 2024 సెప్టెంబర్ 6వ తేదీన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాన్ని పక్కన పెడుతూ గవిమఠం మేనేజర్‌ను ఉత్తరాధికారికు గతంలో ఉన్న బకాయితోపాటు గౌరవ వేతనం ఇస్తూ కొనసాగించాలని ఆదేశించడం జరిగిందన్నారు. హైకోర్టు ఆదేశాన్ని గౌరవిస్తూ దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ 2024 నవంబర్ 28వ తేదీన మఠం మేనేజర్‌కు 8 వారాలలోపు అమలు పర్చాలని ఆదేశించారన్నారు. అయితే 2025 మే 15న మఠం మేనేజర్ కమీషనర్‌కు లేఖ రాస్తూ బకాయి వేతనం, గౌరవ వేతనం గురించి వివరణ అడ్డగ్గా కమీషనర్ 2025 జూన్ 17న పూర్తిస్థాయిలో గతంలో ఉన్న వేతనం చెల్లిస్తూ గౌరవ వేతనం పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. కమీషనర్ ఆదేశాల మేరకు గౌరవ వేతనం ఇవ్వాలని తాను 2 నెలలుగా అడుగుతున్నప్పటికీ కమీషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గవిమఠం మేనేజర్‌పై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి కోరారు.

## వర్షాల వల్ల నీట మునిగిన పంట పొలాలు.

కనేకల్లు ఆగస్టు 13 ప్రభాతవార్త


నీట మునిగిన పంటను చూపిస్తున్న రైతు

కణేకల్ మండల వ్యాప్తంగా గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల కారణం వల్ల పంట పొలాలు నీట మునుగుతున్నాయి పంటలపై ఆశపెట్టుకున్న రైతన్న ఆశలపై వరణుడు ఆక్రోషం చెంది రైతుల ఆశలను అడి ఆశ చేశాడు. మండలం లోని గరుడచేడు గ్రామం లోని సుమారు 200 ఎకరాల వేరు శెనగ పంట నీట మునిగింది. తుంబిగనూరు, నాగేపల్లి గ్రామల మధ్యగల వంకనీరు వేదవతి హగరి నదిలోకి వెళ్లకుండా పంట పొలాలపై ప్రవహిస్తుండటం వల్ల వర్షం నీరు పొలాలలో నిల్వ ఉండి పంట కుళ్ళిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు.ప్రస్తుతం వేరుశెనగ పంట కోత దశకు చేరుకున్నది. పంటచేతికివస్తుంది అనుకున్న సమయం లో ఇలా వర్షం నీటి వల్ల మొత్తం పంట నష్ట పోవాల్సి వస్తున్నది అని రైతులు బాధ పడుతున్నారు. రాత్రింపగలు కష్టపడి కన్నబిడ్డల్లా పెంచుకున్న పంటలు కళ్ళ ముందే వర్షం నీటిలో కుళ్ళిపోతుండడం చూసిన రైతన్న భూమి నీ నమ్ముకున్న రైతులకు ఇదేనా బహుమతి అని ఆందోళన పంటల పండడానికి పంటకు వేద్దామంటే యూరియా కరువైంది పండిన పంటను అమ్ముకుందామంటే మద్దతు ధర కరువైంది మార్కెట్లో ధర లేదని దళారులకు ఇస్తే అయిపోయింది రూపంలో రైతులను నట్టేట ఇలా ఎటు చూసినా రైతన్నలకు బాధలు కష్టాలు వేదనలు తప్పడం లేదు.వ్యవసాయ అధికారులు, కుటమి ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంట రైతులను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిషా ముక్త్ భారత్ లక్ష్యం సాధిద్దాం

### -బెస్ట్ యూనివర్శిటీలో...మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై గోరంట్ల సిఐ బోయ శేఖర్ అవగాహన

గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సిఐ శేఖర్


సిఐ శేఖర్‌ను సన్మానిస్తున్న యూనివర్శిటీ రిజిస్ట్రార్ బృందం

మాదకద్రవ్యాల దుర్వినియోగ ప్రమాదాల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం గోరంట్ల సిఐ బోయ శేఖర్ మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీ విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల రహిత సమాజానికి కట్టుబడి వున్న నిషా ముక్త్ భారత్ చేరువలో భాగంగా విద్యార్థులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన పెంచడంలో సిఐ శేఖర్ చేసిన చొరవ మరియు కృషికి ప్రో వైస్‌ఛాన్సలర్ అనురాధ ధర్, డిప్యూటి రిజిస్ట్రార్ జైప్రకాష్‌లు సిఐని సత్కరించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం వున్న ప్రమాదాల గురించి, ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి విశ్వవిద్యాలయ సమాజానికి అవగాహన కల్పించడం, సున్నితం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలియచేశారు.

## జనసేన డైరెక్టర్లను సన్మానించిన... ఏడిసిసి బ్యాంకు చైర్మన్

### -పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్

గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వానవోలు సింగిల్ విండో డైరెక్టర్, మండల జనసేన నాయకులు గుంటిపల్లి నగేష్, బూదిలి సింగిల్ విండో డైరెక్టర్ నవీన్‌లను ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి ఘనంగా సన్మానించారు. జిల్లా పర్యటనలో భాగంగా చైర్మన్ కేశవరెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్‌తో కలిసి గోరంట్ల మీదుగా ఆమడగూరు వెళుతున్న నేపథ్యంలో గోరంట్లలో మండల జనసేన పార్టీ నాయకులతో కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, గాజుల రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాగుతోట వెంకటేష్, తిరుపాల్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


డైరెక్టర్లను సన్మానిస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్

## వెలిగొండ గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

### -రైతుల సందేహాలను నివృత్తి చేసిన ఏవో బి.రామకృష్ణుడు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పంటల బీమా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో వచ్చే సమస్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసిన పంటలను తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ప్రామాణికంగానే పంటల బీమా, పంటనష్టం, పంట కొనగోలు కేంద్రాల ఏర్పాటు జరుగుతాయన్నారు. మండలంలో ఇప్పటివరకు 2,701 ఎకరాల్లో సాగైన పంటలను నమోదు చేయడం జరిగిందన్నారు. పంటల బీమాకు ప్రీమియం చెల్లించడానికి 14వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నషా యుక్త్ భారత్ అభియాన్ కోసం అందరు కృషి చేయాలి

కంబదూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఒక్కసారే కదా అంటూ మొదలయ్యే మత్తు అలవాటు క్రమంగా యువత జీవితాన్ని అంధకారం లోకి నెట్టుతుందని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. నషా యుక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కంబదూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మత్తు పదార్థాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . అనంతరం మానవహారంగా ఏర్పడి అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ రూప, సూపర్వైజర్లు పద్మజ, సుశీలమ్మ, భారతి ,ఓబులమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారికంగా పుట్టపర్తి పట్టణ పరిసరాల్లో వేసి నఅనదధికార లేఅవుట్లను,ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ( పుడా )అవకాశం కల్పించిందని అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.స్కీమ్ (యస్ఆర్ యస్) ఒక గొప్ప సదవకాశమని పుట్టపర్తి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (పుడా) యొక్క వైస్ చైర్ పర్సన్ మరియు జాయింట్ కలెక్టర్ వారు తెలిపారు. దీనికి సంబందించి ప్రభుత్వం జి ఓ యం యస్ నెం 134 యం ఎ అండ్ యుడి డిపార్ట్ మెంట్ తేది 26-07-2025 ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ , పుడా వైస్ చైర్ పర్సన్ తెలిపిన మేరకు 30-06-2025 కు ముందుగా రిజిస్ట్రేషన్ అయిన అన్ని అనదికార లేఅవుట్లను/అనదికార ప్లాట్లను చట్టబద్ధం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప అపరాధ రుసుముతో యస్ఆర్ యస్ స్కీము ద్వారా ఒక మంచి అవకాశం కల్పించిందన్నారు. ధరఖాస్తు చేసుకొన్న 45 రోజుల లోపు పూర్తి అపరాధ రుసుము చెల్లించిన యెడల అపరాధ రుసుములో 10 శాతము రాయితి, 46 రోజులనుంచి 90 రోజులలోపు అపరాధ రుసము చెల్లించిన యెడల అపరాధ రుసుములో 5 శాతము రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరియు ఈ యస్ఆర్ యస్ స్కీమ్ క్రింద 14 శాతము ఓపెన్ స్పేస్ చార్జెస్ నందు కూడా 7 శాతము రాయితి ఇవ్వనున్నట్లు తెలిపారు, దీనికి సంబంధించి పుడా అధికారులు పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, నల్లమాడ, ఒడిసి మరియు ఆమడగూరు మండలాలకు సంబందించిన పంచాయతి కార్య దర్శులకు యండిఓ మరియు డిప్యూటీ యండిఓ ల సమక్షములో ఈ యస్ఆర్ యస్ స్కీము గురించి అవగాహనా సధస్సు ఏర్పాటు చేసి వివరముగా తెలియజేసి పలు సూచనలు ఇవ్వడము జరిగినది, వారి వారి పంచాయితీలకు సంబందంచి ఉన్న అనదికార లేఅవుట్లను /అనదికార ప్లాట్లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి సంబందిత యజమానులకు తెలియ చేసి వారి యొక్క అనదికార లేఅవుట్లను / అనదికార ప్లాట్లను ఈ యల్ఆర్ యస్ స్కీమ్ క్రింద ధరఖాస్తు చేసుకొని క్రమ బద్దీకరించుకొనునట్లు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ స్కీము గడువు దాటిన తరువాత అనదికార లేఅవుట్లు / అనదికార ప్లాట్లు ఉన్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు, ఆ లేఅవుట్లకు విద్యుత్తు, రోడ్లు, కాలువలు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించ బడవని, భవన అనుమతులు జారీ చేయబడవని, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు కావని పేర్కొన్నారు. కావున అనదికార లేఅవుట్ల/అనదికార ప్లాట్ల యజమానులందరు ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనదికార లేఅవుట్లు/అనదికార ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ఇందుపై ఏవైనా సందేహాలు ఉన్నచో పుడా కార్యాలయములో సంప్రదించాలని తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం ద్వారా నిర్దేశింపబడి, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ వారి మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక 2020వ సంవత్సరం ప్రారంభం నేటితో 5 సంవత్సరాల వార్షికోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలో రాజేంద్ర మునిసిపల్ హై స్కూల్, శ్రీ సాయిబాబా ఇంటర్, డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం, సామూహిక ప్రతిజ్ఞ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ బి.అనిల్ మాట్లాడుతూ.. మారుతున్న సమాజంలో నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. రాష్ట్రంలో 2020వ సంవత్సరం నుండి మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మెడికల్, పోలీస్, ఈగల్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన వారిని కౌన్సెలింగ్ ఇవ్వడానికి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ డిఆడిక్షన్ సెంటర్, ప్రైవేట్ సంస్థ వారిచే నడుపుతున్న దివ్య శ్రీ డిఆడిక్షన్ సెంటర్, అనంతపురంకు పంపి వారికి తగిన వైద్యం అందించేలా పాటు పడాలని కోరారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియ జేయాలని అన్నారు. ఈ సందర్భంగా బి.అనిల్ పాఠశాల, కళాశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగంపైన అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు యం.సిరా జుద్దీన్, డా. వరద రాజులు, హనుమంతు, ఈగల్ శాఖ, డా.సి.సరిత, ప్రిన్సిపాల్, బాబా ఫక్రుద్దీన్, ప్రోగ్రాం అధికారి యం.భార్గవి, ప్రోగ్రాం అధికారిని సురేంద్ర, నోడల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం
### - నిజాంపేటలో అత్యాధునిక 800 పడకల ఆసుపత్రి

అనంతపురం కల్చరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్-అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై బుధవారం సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ చైర్మన్ దండు శివరామరాజు మాట్లాడుతూ.. అందరికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరుతుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు.

ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చిందన్నారు. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థ లకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుందన్నారు అలాగే ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయన్నారు.

## భారత్‌పై అమెరికా ఆంక్షల నుంచి వ్యవసాయరంగాన్నికాపాడుకుందాం
### - జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారత్‌పై అమెరికా ఆంక్షల నుంచి వ్యవసాయ రంగాన్ని, కార్మిక రంగాన్ని కాపాడుకుందామని సంయుక్త కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ వద్ద ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, జిల్లా రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షులు నాగముని, పండ్లతోట రైతు సంఘం అధ్యక్షులు శివారెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, కోశాధికారి రాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశం నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వ్యవసాయ, ఆక్వా తదితర ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ 50 శాతం సుంకాలను విధించారని, ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. సుంకాల విధింపు వల్ల అమెరికాకు దిగుమతి అవుతున్న రొయ్యల ధరలు పెరుగుతాయని, కొనుగోలు చేసే భయర్లు చేతులెత్తేశారన్నారు. కావున ఆక్వా తదితర ఉత్పత్తులపై మన రాష్ట్రంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. అమెరికాకు బదులు యూరఫ్, దక్షిణ ఆసియా లాటిన్ అమెరికా వంటి ప్రత్యామ్నాయ మార్కెట్ ను అన్వేషించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు రామిరెడ్డి, రాయుడు, మధు యాదవ్, వెంకటరాముడు, కుళ్లాయప్ప, మహిళా రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

## ఉపాధిహామీ ద్వారా శాశ్విత వనరులు ఏర్పాటు చేద్దాం - ఎంపిడిఓభాస్కర్

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పథకం ద్వారా శాశ్విత వనరులను ఏర్పాటు చేద్దామని ఎంపిడిఓ భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం ఐటిసి ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉమ్మడి వనరుల పునరుద్ధరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలోని ప్రజల అవసరాలు తీర్చడానికి ఉపయోగపడే వాటిని ఉమ్మడి వనరులు అంటారు, కొండలు, గుట్టలు, పచ్చియ బయల్లు, మేత భూములు, అడవులు తదితర వాటిని అన్నారు. వాటితోపాటు కాల్వలు, వాగులు, చెరువులు, కుంటలు, నదులు ఇతర నీటి నిల్వలన్నింటినీ ఉమ్మడి వనరులుగా నిర్వహించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసి దామోదర్, డిఆర్‌పి రంగారెడ్డి, సిఆర్‌పి దామోదర్, గంగరాజు, మండల వ్యాప్తంగా పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్


సమావేశానికి హాజరైన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు

## గంజి శ్రీరాములు కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
### ఇటీవల పలు కారణాలతో మరణించిన నేతల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్, అగస్ట్ 13 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబాలను ఎమ్మెల్యే పరిటాలసునీతపరామర్శించారు. అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్,మాజీఎంపీటీసీ గంజి శ్రీరాములు గత నెల 28నగుండెపోటుతోమరణించగా ఆరోజు పరిటాల శ్రీరామ్ వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే సునీత బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచిగా, ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేసుకున్నారు. పార్టీకి ఆయన మరణం తీరని లోటన్నారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన భోగం లింగమయ్య గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడి చికిత్స పొందుతూ మరణించగా వారి నివాసానికివెళ్లివారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. గ్రామంలో కీలక నాయకులను కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. వారికుటుంబాలకు పార్టీతో పాటు తాము కూడా అండగాఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్య నారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మురళి మోహన్, రామాంజినేయులు, స్థానిక టీడీపీ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత టిడిపి నాయకులు

## గర్భవతులకు వైద్య పరీక్షలు
### - తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్


గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి సు రక్ష మాతృ అభియాన్ కార్య క్రమంలో భాగంగా గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గర్భవతులకు సలహాలు సూచనలు తెలి పినట్లు, ప్రతి గర్భిణీ స్త్రీ మూడవ నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టిటి ఇంజెక్షన్ చేయించుకుని ప్రతి నెల క్రమం తప్పకుండా ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, తరిమెల సర్పంచు ఓబుళేసు ఆధ్వర్యంలో 100 మంది గర్భవతులకు మంచి పోషకాలు కలిగినటువంటి ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గ్రేసి లలిత, సూపర్‌వైజర్ నాగమ్మ, చంద్రశేకర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్స్, హెల్త్ ప్రొవైడర్స్, ఆశాకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు విసిని కలిసిన బ్లాక్ బక్స్ ప్రతినిధి

అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ సాంకేతిక శిక్షణ సంస్థ బ్లాక్ బక్స్ ప్రతినిధి పేరూరు బాలకృష్ణ అనంతపురం జెఎన్‌టియుఏ వైస్ ఛాన్సలర్ డా.సుదర్శన్‌రావును బుధవారం ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రముఖ సాంకేతి నిపుణురాలు తోట అనురాధ ఆధ్వర్యంలో గత 12 ఏళ్లుగా విజయవంతంగా నిర్వహించబడుతున్న బ్లాక్‌బక్స్ సంస్థ గురించి ఆయన వీసీకి వివరించారు. గత కొన్నేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో బిటెక్ పట్టభద్రులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ వారు విజయం సాధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో సాంకేతిక శిక్షణ ఇస్తూ వారు కళాశాల ప్రాంగణ ఎంపికలో ఉద్యోగం సాధించేలా విద్యార్థులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక ఏఐ (కృత్రిమ మేధ) అనుసంధాన శిక్షణ పొందిన నిపుణుల బృందం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన వీసీకి వివరించారు.


జెఎన్‌టియుఏ విసితో బ్లాక్ బక్స్ ప్రతినిధి పేరూరు బాలకృష్ణ

## నీటిని ఒడిసి పట్టడంలో.. ఉత్తమ గ్రామ పంచాయితీలు


అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

జలశక్తి అభియాన్‌లో భాగంగా వర్షపునీటిని ఒడిసి పట్టడంలో జరిగిన పనులకు, జలసంరక్షణకు సంబంధించిన వాటికిగాను జిల్లాలోని రెండు గ్రామ పంచాయితీలను నేషనల్ వాటర్ మిషన్‌వారు ఉత్తమ గ్రామ పంచాయితీలుగా సెలక్ట్ చేయడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అందులో భాగంగా నార్పల మండలం బొందల వాడ గ్రామ పంచాయితీ(సర్పంచు), గుత్తి మండలం యంగన్నపల్లి గ్రామ పంచాయితీ(సర్పంచు) ఉత్తమ సర్పంచులుగా జాతీయ స్థాయిలో నేషనల్ వాటర్ మిషన్‌వారు అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరు నార్పల మండలం బొందల వాడ గ్రామ పంచాయితీ సర్పంచు ఆలం శిరీష, గుత్తి మండలం యంగన్నపల్లి గ్రామ పంచాయితీ సర్పంచు పి.భరత్‌కుమార్, వీరిని సతీసమేతంగా ఢిల్లీలో ఆగస్టు 15వ తేదిన అవార్డు కొరకు నేషనల్ వాటర్‌మిషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాటర్ రీసోర్సెస్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి వారు ఆహ్వానించినట్లు వారు తెలిపారు.

## ఇలాంటి నిస్వార్థ సేవతో మన గ్రామాల్లోని పిల్లల భవిష్యత్తును మరింత ఉజ్వలం చేయడానికి ముందుకు రండి!

అనంతపురం కల్చరల్, ఆగస్ట్/ 13 ప్రభాతవార్త

సత్య సాయి జిల్లాలోని చంద్రచెర్ల గ్రామానికి చెందిన రైతు రాయపాటి నాగరాజు, తన సొంత డబ్బుతో గ్రామంతలోని ప్రభుత్వ పాఠశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ఇండియా 1000 పోటీలో పాల్గొనేలా దరఖాస్తు చేయించారు. ఇండియా 1000 అనేది 6వ నుండి 12వ తరగతి యువ ప్రతిభను గుర్తించి, వారి నైపుణ్యాలను వెలికితీసే ఒక అద్భుతమైన వేదిక. ఈ పోటీ విద్యార్థులకు తమ సామర్థ్యాలను జాతీయ స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తుంది. పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, ఈ చొరవపై చాలా సంతోషం వ్యక్తం చేశారు. నాగరాజు నిస్వార్థ సేవ, విద్య పట్ల ఉన్న అపారమైన అభిమానం గ్రామీణ విద్యార్థుల జీవితాల్లో కొత్త కాంతిని నింపుతోంది. ఆయన చేసిన ఈ అద్భుతమైన కృషి గ్రామీణ విద్యను బలోపేతం చేయడమే కాక, యువ మనసుల్లో ఆశల స్ఫూర్తిని రగిలిస్తోంది.



## మత్తు పదార్థాలతో జీవితాలు అంధకారం
### జిల్లా ఎస్పీ ఆదేశాలతో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు, పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు ఆయా పోలీసులు నిర్వహించారు. అంతేకాకుండా...ముఖ్యమైన ప్రదేశాలు, హాట్ స్పాట్ల వద్ద మారథాన్, వాక్ తాన్ లు చేపట్టారు. ఈసందర్భంగా ఆయా పోలీసు అధికారులు మాట్లాడారు. కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా ఉత్తర్వులు జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు "నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం యాంటి డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతుండటం ఆందోళన కల్గించే విషయమన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని... మత్తు పదార్థాలు సేవించడం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని... మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి, ఇతర నిషేదిత మత్తు పదార్థాలు ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపు మాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు ఖినోఖి చెప్పేలా పోలీస్ శాఖకు సహకరించి యువత బంగారు భవిష్యత్తు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసు శాఖకు తెలియచేస్తానని ఉన్నత పాఠశాలలు/కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. మీ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తించినా లేదా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ విజ్ఞప్తి చేశారు

## జిల్లాలో పలు పంచాయతీలు తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజు నాయుడు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా పలు పంచాయతీలను తనిఖీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు చెప్పారు. బుధవారం ప్రభాతవార్తతో పంచాయతీలలోని అనేక అంశాలను ఆయన వెల్లడించారు. జిల్లాలోని కళ్యాణదుర్గం మండలంలోని చాపిరి మాదిరెడ్డిపల్లి కాలనీలో తనిఖీలు నిర్వహించమన్నారు. తనిఖీ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలను కలిసి ఇంటింటి చెత్త సేకరణ మరియు పారిశుధ్య పరిస్థితులపై అలాగే ।జులీలీ కాల్స్ పై అవగాహన గురించి సమాచారం సేకరించారు. అనంతరం ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సెంటర్ (ఙీజూశిది) షెడ్‌ను సందర్శించి హరిత రాయబారులకు ప్రతి రోజు ఇళ్ల నుంచి చెత్త సేకరణ చేయాలని అలాగే తడి చెత్త మరియు పొడి చెత్త వేర్వేరు గా సేకరించాలని సూచించారు. అలాగే స్వామిత్వ సర్వేలో భాగంగా చాపిరి గ్రామ పంచాయతీలో ఇంటింటి కొలతలు చేపట్టడం జరిగింది. ప్రతిరోజూ 50 ఇళ్ల కొలతలు పూర్తి చేయవల సిందిగా సూచించడం జరిగింది. తనిఖీ లో డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, నవీన్, బొజ్జన్న, మరియు గ్రామ సర్పంచ్ హనుమంతప్ప పాల్గొన్నారు అని చెప్పారు డిపిఓ గారి పర్యటనలో ఎదురైన సంఘట గార్లదిన్నె మండలం ఎర్రగుంటపల్లి గ్రామ పంచాయతీలో తారసపడ్డ వృద్ధ స్వయంకృషి మహిళ 85 సంవత్సరాల వృద్ధ వయసులో ఉన్న జుబేదా, తన పని తాను చేసు కుంటూ చిన్నపాటి హోటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతుంది. డిపిఓ పంచాయతీ పర్యటనలో భాగంగా తారసపడ్డ జుబేదా జీవన విధానమే నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది అని తెలియ చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీరు వీధిలైట్లు పురాణ వీధులు పరిశుభ్రత తప్పక పాటించాలని ఆయన ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులకు ఒక ప్రకటనలు తెలియజేశారు.


పరిశుభ్రత పాటించాలని తెలియజేస్తున్న డిపిఓ


85 ఏళ్ల యుద్ధ మహిళ జీవన విధానం పరిశీలించిన డిపిఓ

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

అనంతపురం వైద్యం ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అన్నారు. బుధవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యఅధికారులతో తన కార్యాలయం నుండి జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తు తము అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, అములు తీరును సునిచితంగా సమీక్షించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుండి, చేపడుతున్న ఐ వి ఆర్ ఎస్, సర్వే ద్వారా ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, మందుల పంపిణీ పై జిల్లాకు సంబంధించిన నివేదికను వైద్యాధికారులకు తెలియచేస్తూ, పలు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా వైద్యాధి కారులు సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని ఉదయం 9,గంటల, నుంచి సాయంత్రం, 4,గంటల వరకు ఆరోగ్య కేంద్రాల్లో ఉండి వైద్యసేవలందించాలని ఆదేశించారు, ఇందులో ఏమాత్రం ఆలసత్వం వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుటానని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, 104, సంచార వైద్య సేవలు వాహనమున డాక్టర్ సిబ్బంది గ్రామలకు వెళ్లి,వైద్య సేవలు , ల్యాబ్ టెస్టులు, మరియు మందుల పంపిణీ జరిగేలా చూడాలని ఆన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ,, వర్షాకాలంలో దోమకాటు వల్ల వచ్చు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమలు వృద్ధి దోమకాటు నివారణ చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుని వ్యాధి నివారణకు కృషి చేయాలి అని తెలిపారు. అంతేకా కుండా కలుషితమైన నీటి వలన వచ్చు టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, కామెర్లు వంటి వ్యాధులు ప్రబలకుండా మీ ప్రాంతాలలో మంచినీటిని క్లోరినేషన్ మరియు పరిసరాల పరిశుభ్రత వంటి చర్యలు మున్సిపాలిటీ / పంచాయితీ శాఖల సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. గర్భవతుల నమోదు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సాధ్యమైనంత ముందుగా గర్భవతులను నమోదు చేసి వారికి కావలసిన సేవలు అందించి హై రిస్క్ గర్భిణీలను గుర్తించి సత్వర సేవలు అందించడానికి కృషి చేయాలని సూచిస్తూ ఇకపై మాతృ మరణాలు, శిశు మరణాలు జరిగితే సహించబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పర్యవేక్షక ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని బాల్య వివాహాలను అరికట్టాలని , సరైన వివాహ వయస్సు గురించి తల్లిదండ్రులకు తెలియజేసి టీనేజ్ ప్రెగ్నెన్సీ లను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి

## ఆదాయం పుల్...నిర్వహణ నిధులు నిల్...!
### సొంత డబ్బులతో స్టేషనరీ, పరికరాలు కొనుగోలు చేస్తున్న వైనం - తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు
### ఇది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని పరిస్థితి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రభుత్వానికి అధిక ఆదాయం తీసుకువచ్చే శాఖల్లో రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. అలాంటి శాఖలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కార్యాలయాల నిర్వహణకు నిధులు మంజూరు చేయడం లేదు. దీంతో అవసరమయ్యే స్టేషనరీ, ఇతర సామాగ్రిని సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులే కొనుగోలు చేసి పాలనను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ విషయం ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్, రూరల్, శింగనమల, తాడిపత్రి, యాడికి, గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, కణేకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, హిందూ పురం, ధర్మవరం, బుక్కపట్నం, కదిరి, తనకల్లు, మడకశిర, సి.కె.పల్లి, చిలమత్తూరు, పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి ప్రతి ఏడాది రూ.కోట్లాది రుపాయిల ఆదాయం వస్తుంది. అయితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణ కోసం రాష్ట్ర కార్యా లయం నుండి ప్రతి ఏడాది ఓఓఈ కింద విడతల వారిగా నిధులు మంజూరు అయ్యేవి. ఆ నిధులతో సబ్ రిజిస్ట్రార్లు కార్యాలయానికి కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడం, కంప్యూటర్, ప్రింటర్ తదితర పరికరాలు చెడిపోతే రిపేరి చేయించుకోవడం, విద్యుత్ చార్జీలు చెల్లించి పాలనను కొనసాగించేవారు. అయితే దాదాపు గత పదేళ్లుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణకు నిధులు మంజూరు చేయడంలేదు. దీంతో ఆయా సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు సొంత డబ్బుతోనే కార్యాలయానికి కావాల్సిన స్టేషనరీ, ఇతర సామాగ్రి కొనుగోలు, పరికరాలు రిపేరి చేయించుకుంటు న్నారు. అలాగే ప్రతి నెల ఒక కార్యాలయానికి రూ.6 వేలు నుండి రూ.10 వేలు వస్తున్న విద్యుత్ చార్జీలు కూడా సొంతంగానే చెల్లించి పాలనను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక సీనియర్ అసిస్టెంట్ రూ.14 వేలు విలువ చేసే ప్రింటర్‌ను సొంత డబ్బుతో కొనుగోలు చేశారు. అలాగే అక్కడే మరొక సీనియర్ అసిస్టెంట్ సొంతంగానే కంప్యూటర్‌ను కొనుగోలు చేశారు. అలాగే అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా దాదాపు రూ.14 వేలు విలువ చేసే ప్రింటర్‌ను కూడా ఉద్యోగులే కొనుగోలు చేశారు. ఇలా చాలా కార్యాలయాల్లో ప్రతి నెల స్టేషనరీతో పాటు ఇతర సామాగ్రిని కొనుగోలు చేసి పాలనను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ విషయం రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోవడంలేదని పలువురు సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాలు ఉద్యోగులు వాపోతున్నారు. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధి కారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని, అలాగే కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సరఫరా చేయాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ విజయలక్ష్మి** ఉమ్మడి అనంతపురం జిల్లాలో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్వహణకు నిధులు రావడం లేదన్న విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాము. త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

**CHANGE OF NAME**
I NADEEMULLA SHAIK (OLD NAME) S/O RAHAMTULLA SHAIK H.NO.2-210, DARGA PETA. PENUKONDA: 515110. SRI SATHYA SAI DISTRICT (A.P) CHANGING MY NAME FROM NADEEMULLA SHAIK (OLD NAME) TO **NADIMULLA SHAIK** (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED AS **NADIMULLA SHAIK** FOR ALL PURPCISES

## మెడికల్ కళాశాలకు మృతదేహం అందజేత

అనంతపురం వైద్యం ఆగస్టు 13 ప్రభాతవార్త అనారోగ్య కారణంతో మృతి చెందిన రాజమ్మ మృతదేహాన్ని మెడికల్ కళాశాల విద్యార్థుల పరీక్షల నిమిత్తం అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆ మృతదేహాన్ని అందజేసినట్లు రాజమ్మ కుటుంబ సభ్యులు టీవీ రెడ్డి తెలిపారు సాయి ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ సోనియా మృతురాలి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు

**CHANGE OF NAME**
I, **Muktha Lakshmi Narayanamma** (Date of Birth: 01 July 1965), Mother of No. 2611841M, Rank Havildar M. Ramanarayana Reddy of Unit 26, Madras C/O 99 APO, Residing at Thippepalli (V), Subbarao Peta PO, Dharmavaram (M), Anantapuramu Dist, AP-515672, have changed my name to **Mukthapuram Lakshmi Narayanamma** due to wrongly declared by my son at the time of enrolment. Vide Affidavit dated 13-08-2025 before Notary at Dharmavaram.

## కమ్మరి పార్వతమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రదీప్ ఆచారి


కంసాల ప్రదీప్ ఆచారి

నార్పల ఆగస్టు13, ప్రభాతవార్త రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన 31 నామినేటెడ్ పదవులలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నంద్యాల పార్లమెంట్ టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కమ్మరి పార్వతమ్మ గారు ఎన్నికైన సందర్భంగా నార్పల కి చెందిన బీసీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కంసల ప్రదీప్ కుమార్ ఆచారి ఆనందాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రదీప్ ఆచారి మాట్లాడుతూ.. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఒక మహిళను ఎంపిక చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

**ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: ANANTHAPURAMU.**
**"e-procurement tender notice"**
**e-procurment Notice No. EE/APEWIDC/ANTP/NIT/2025-26, Dt: 13.08.2025**
Tender NIT No's. **95 to 109/EE/APEWIDC/ANTP/AE/2025-26, Dt:13.08.2025** Tenders are invited for various works (12 No's) in this Division **Est. cost Rs.1.00 Lakh to 40.00 Lakhs.** Start date of tender: **14.08.2025** at 3:00 P.M and last date and time for receipt of tender: **22.08.2025** at 04:30 P.M. Further detail can be seen at e-procurement market place at ***https://tender.apeprocurement.gov.in.***
**Sd/-EXECUTIVE ENGINEER, APEWIDC, ANANTHAPURAMU**

04ATP13_04ATP13.qxd 13-08-2025 PM 11:11 Page 1



# డిమాండ్ల సాధనే మా యూనియన్ లక్ష్యం

తాడిపత్రి, ఆగస్టు 13, ప్రభాతవార్తః

ఆర్టీసీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పది నెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోతున్నా పరిష్కారం కానందున ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్(ఏపీపీటీడీ) ఆందోళన చేపడుతోందని ఆ యూనియన్ తాడిపత్రి డిపో కార్యదర్శి కేజీఎన్ బాబు బుధవారం తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు, రెండు రోజుల పాటు చేపట్టిన ధర్నా సిబ్బంది, కార్మికుల సహకారంతో విజయవంతమైందని ఆయన అన్నారు. విద్యుత్తు బస్సుల నిర్వహణ ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే క్రమంగా సంస్థ ప్రయివేటు పరమైపోతుందని, అపరి ష్కృతంగా ఉన్న పదోన్నతులను వెంటనే పరిష్కరించాలని, 12 ఏళ్ల ఇంక్రిమెంట్లను కలపడంలో జాప్యాన్ని నివారించాలని, ఆగస్టు 15న అమలుకానున్న ఉచిత బస్సు పథకం విషయంలో సిబ్బంది ఎదుర్కోనున్న ఇబ్బందులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కేజీఎన్ బాబు డిమా ండు చేశారు. దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న డీఏ, లీవ ఇన్‌క్యాష్‌మెంట్, పీఆ ర్సీలను వెంటనే చెల్లించాల ని, మృతి చెందిన, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల గ్రాట్యుటీ,



ధర్నాలో పాల్గొన్న యూనియన్ నాయకులు, కార్మికులు

సెటిల్‌మెంట్లను వెంటనే అమ లు చే యాలని డిపో అధ్యక్షులు మహే శ్వర్, కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న వారిలో డిపో యూనియన్ ఉపాధ్యక్షులు రంగయ్య, ఆర్సీఎమ్ సుధాకర్, గ్యారేజీ సెక్రటరీ రామకృష్ణ, సలహాదారుడు ఏసోబు తదితరులు ఉన్నారు.

# శ్రీవారి హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపులో పాల్గొన్న భక్తులు

కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

.ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ఉప కమిషనర్ వెండిదండు శ్రీనివాసరెడ్డి తెలిపారు. 75 రోజులకుగాను రూ.1,13,14,265 నగదు, యుఎస్‌ఏ డాలర్స్ 150, యూరో కరెన్సీ 10, నేపాల్ కరెన్సీ 60, యునైటెడ్ అరబ్ ఎమరేట్స్ 10, సౌది అరేబియా 1తోపాటు బంగారు 14 గ్రాములు, వెండి 810 గ్రాములు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిఎస్.ప్రసాద్, కెనరాబ్యాంక్ మేనేజర్, ఆలయ సిబ్బంది, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని హంద్రీనీవా, ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులతో భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో చెరువు కట్ట మరమ్మత్తులు, చెక్‌డ్యాంలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కి వెళ్తే కోరిక తీర్చమన్నాడు

## - గిరిజన మహిళపై ఎస్ఐ రాజశేఖర్ లైంగిక వేధింపులు
## - కోరిక తీర్చమని రాత్రివేళల్లో వీడియో కాల్స్ చేస్తున్న ఎస్ఐ రాజశేఖర్

ముదిగుబ్బ, ఆగస్టు 13 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ వికృత చేష్టలు పోలీస్ శాఖలో విమర్శలకు దారితీసింది. ఒక మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న విచారణకు ఆదేశించడంతోపాటు ఎస్సైని విధుల నుంచి తప్పించి వీఆర్ పంపడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే ..న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు గిరిజన మహిళ వెళ్తే ఆ గిరిజన మహిళను ఎస్సై రాజశేఖర్ వేధింపులకు గురిచేశాడు. నా కోరిక తీరిస్తే నీ జీవితం అందలం ఎక్కిస్తానని నీకు నీ భర్తకు ఇబ్బందులు తప్పవని ఎస్సై బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ముదిగుబ్బ మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ గరువు తాండ గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ తన బంధువుల సమస్యపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా మీ సమస్య తీరుస్తాను మీ ఫోన్ నెంబరు ఇవ్వండి అంటూ నంబర్ తీసుకొని అప్పటి నుండి రోజు మహిళను లొంగ తీసుకునేందుకు మాట మాట కలుపుతూ వచ్చాడు. గత రెండు నెలలుగా ఆ మహిళను వేధిస్తూ వచ్చాడు. వేధింపులు ఎక్కువ కావడంతో తన భర్తకు విషయం తెలపడంతో అతను ఎస్ఐ రాజశేఖర్‌కు ఫోన్ చేసి ఇలాంటి అసభ్యకర మాటలను మాట్లాడవద్దు అంటూ నీ బుద్ధి మార్చుకోండి అంటూ హెచ్చరించడంతో అతనికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే అతను రక్షక భటుడు అనే పదాన్ని మర్చి రాత్రిపూట వీడియో కాల్స్ చేసి తను న్యూడ్ వీడియోలను ఆ మహిళకు చూపించాడు ఆ మహిళ ఎస్సై రాజశేఖర్ చేసిన వీడియో కాల్‌ను



ఎస్ఐ రాజశేఖర్ (ఫైల్‌ఫోటో)



లైంగిక వేదింపులకు దిగిన ఎస్ఐ రాజశేఖర్

రికార్డ్ చేశారు. ఎస్సై పై చర్యలు తీసుకోవాలంటూ ఆ గిరిజన మహిళ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన ఎస్సై రాజశేఖర్ ఇలాంటి ప్రవర్తన పోలీసు వ్యవస్థకే మచ్చ లాంటిది అన్నారు. పోలీస్‌స్టేషన్ ఒక దేవాలయం లాంటిది అంటూ ఉన్నతాధికారులు పదే పదే చెప్తూ ఉంటారు. కానీ ఇలాంటి అధికారులు తప్పు చేయకుండా చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు కోరుతున్నారు.

# అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా రామునాయక్


అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త



రామునాయక్

అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా రామునాయక్‌ను నియమిస్తూ సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డీడీ ఖుష్బూ కొఠారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి డీఎస్‌డ బ్ల్యూవో పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో ఆయన ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న గుత్తి ఇన్‌ఛార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసులకు అప్పగిస్తూ డీడీ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే కళ్యాణ దుర్గం ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్ ఉరవకొండ ఇన్‌ఛార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన తనకు ఉరవకొండ ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూ వో బాధ్యతలు తొలగించి, అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా బాధ్యతలు అప్పగించాలని జిల్లా కార్యాలయంలో లెటర్ రాసిచ్చినట్లు తెలిసింది. అదే విధంగా బుక్కరాయ సముద్రం ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ రాము నాయక్ (గ్రేడ్-1) కూడా తనకు త్వరలోనే ఏఎస్‌డ బ్ల్యూవోగా పదోన్నతి వస్తుందని, అందువలన ఖాళీగా ఉన్న అనం తపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో బాధ్యతలు తనకే ఇవ్వాలని జిల్లా కార్యాల యంలో లెటర్ రాసిచ్చినట్లు తెలిసింది. అయితే ఇప్పటికే రెగ్యులర్ ఏఎస్‌డ బ్ల్యూవో రామ్మోహన్ రెండు డివిజన్ల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందు వలన గ్రేడ్-1 వార్డెన్‌కే అనంత పురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా బాధ్యతలు అప్పగించినట్లు డీడీ తెలిపారు. నూతన ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే క్షేమానికి సంకేతం



విద్యార్థులకు సూచనలిస్తున్న ఏఎస్సై వెంకటేష్

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 13, ప్రభాతవార్త ః

డ్రగ్స్ రహిత సమాజమే క్షేమానికి సంకేతమని, ముఖ్యం గా యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించ కూడదని యాడికి ఏఎస్సై వెంకటేష్ యువతకు సూచించారు. స్థానిక జేసీ డీఆర్ జూనియర్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు, సలహాలు అందచేశారు. డ్రగ్స్ వ్యసనానికి గురై భవిష్యత్తును నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు, సమాజానికి క్షోభ ను మిగల్చవద్దని ఆయన సూచించారు. నగరాల్లో విస్తరిస్తున్న ఈ సంస్కృతి పట్టణాలకు ప్రాకుతోందని, మనలాంటి గ్రామీణ ప్రాంతాలకు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం మనందరిపై ఉందని ఆయన అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల సంచారం కాని, వినియోగంపై గాని ఎలాంటి సమాచారం తెలిసినా తమకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజం, ఆరోగ్య కర సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాల ని ఏఎస్సై పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు షాషావలి, మహేష్, శ్రావణి, వసుంధర కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేడు అనంతపురానికి మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

( మొదటి పేజీ తరువాయి ) పార్టీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి వస్తుండడంతో కళ్యాణ వేదిక వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. ఆయనకు ఘనస్వాగతం పలకడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఉదయం 9:30 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుండి బయలుదేరి హెలిపాడ్ వద్దకు చేరుకొని అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో 11:30 గంటలకు అనంతపురం చేరుకోనున్నారు. ఇక్కడ 11:40 గంటలకు కళ్యాణ వేదికకు చేరుకొని 12.05 వరకు అక్కడే ఉండి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన అనంతరం హెలిపాడ్ కు చేరుకొని అక్కడి నుండి బెంగళూరులోని ఇంటికి హెలికాప్టర్లో చేరుకోనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి ఇంద్రప్రస్థలో యువనేత వై.ప్రణయ్ రెడ్డి రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. వైఎస్ఆర్సీపి శ్రేణులతో పాటు వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# బియ్యం మిల్లు యజమానిపై కేసు నమోదు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 13, ప్రభాతవార్త ః

చౌక బియ్యం అక్రమంగా నిల్వ ఉంచి, సన్న బియ్యంగా మారుస్తున్న మిల్లు యజమాని బండిమేకల బలరాముడిపై కేసు నమోదు చేయించినట్లు బుధవారం పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ ఈరన్నతో కలిసి ఆయన తనిఖీల వివరాలు వెల్లడించారు. తమ తహసీల్దా ర్‌కు అందిన సమాచారం మేరకు యాడికిలో దాడులు నిర్వహిం చగా చౌక బియ్యం తరలిస్తున్న లారీ, బొలెరో, ఆటో పట్టుపడ్డాయని, మిల్లులో ఇంకా బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. 5,455 సంచుల్లో చౌక బియ్యం, 427 ఖాళీ గోనె సంచులు, అంగన్‌వాడీకి పంపిణీ చేసే బియ్యం సంచులు స్వాధీనం చేసుకొని, చౌక బియ్యాన్ని గుంతకల్లులోని ప్రభుత్వగోదాముకు తరలించినట్లు ఆయన వివరించారు. మిల్లు యజమానితో పాటు మేడసరి గంగాధర్, మసూద్‌వలిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# రైతుల పక్షాన నిలబడుదాం

## - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - రైతులు, విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించండి
## - సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసిలు



జడ్పి సమావేశంలో సభ్యులతో మాట్లా డుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లాలో పార్టీలకు అతీతంగా రైతులకు సాయం అందించి రైతుల పక్షాన నిలబడుదామని అధికారులకు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సభ్యులకు సూచిం చారు. జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలను బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నాలుగు స్థాయి సంఘ సమావేశాలను, ఇతర చైర్మన్ల అధ్యక్షతను, మూడు స్థాయి సంఘం సమావేశాలను నిర్వహించారు. ప్రధానంగా వ్యవసాయం, విద్యపై స్థాయి సంఘ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో యూరియా కొరత అధికంగా ఉందని, ఆర్‌బికెల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను అందుబా టులో ఉంచాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో అనేక మంది రైతులకు అన్యాయం జరిగిందని, పిఎం కిసాన్ వచ్చినప్పటికీ అన్నదాత సుఖీభవ రాలేదని అధికా రులు రైతులకు అవగాహన కల్పించకపోవడం వల్లే సమస్య ఏర్పడిందని పలువురు సభ్యులు అధికారుల తీరుపై మండిపడ్డారు.

జిల్లాలో రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలు కూడాచేసుకునే పరిస్థితి ఏర్పడి ందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అవసరమైన సాయాన్ని అందిం చేందు కు అధికారులు దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా నాసిర కం ఎరువులు, నాసిరకం విత్తనాలు చేపడుతున్నా అధికారులు పట్టిం చు కోవడం లేదని, ఎరువుల దుకాణాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇష్టారాజ్యంగా వ్యాపారులు వ్యవహరిస్తున్నారని పలువురు సభ్యులు మండి పడ్డారు. అదే విధంగా విద్యపై జరిగిన చర్చలో అర్హులైన అనేక మంది విద్యా ర్థులకు తల్లికి వందనం రాలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా జిల్లాలో మధ్యాహ్న భోజనం పథకం అస్తవ్యస్థంగా తయారైందని అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఏజ న్సీల నిర్వాహకులు ఇష్టా రా జ్యంగా వ్యవహరిస్తున్నా రని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశా రు. అనేక పాఠశాలల్లో మ ధ్యా హ్న భోజనం సరిగా లేక పోవ డం వల్ల విద్యార్థులు ఇంటి భోజనం తెచ్చుకుంటున్నారని పేర్కొన్నా రు. అనేక పాఠశా లలు, హాస్టళ్లల్లో భోజనం సరిగా లేక ఫుడ్ పాయిజన్ అవుతూ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా అధికారుల పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. విద్యాశాఖ అధికారులు తరచూ మధ్యాహ్న భోజనం పథకంతోపాటు హాస్టళ్లను తనిఖీలు చేస్తుంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని సూచించారు. అదే విధంగా కొత్తగా ప్రభుత్వ ం తీసుకొ చ్చిన జీవో వల్ల ఇతరులు పాఠశాలల ప్రాంగణంలోకి వెళ్లే అవకా శం లేకపోవడం వల్ల వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. అధికారులకు విద్యార్థుల సమస్యలు పట్టవా అని వారు ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా స్థాయిలో జరిగే జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశాలకు జిల్లా స్థాయి అధికారులు హాజరు కాకపోతే ప్రజా ప్రతినిధులు ఎవరికి సమస్యలు చెప్పాలని ప్రశ్నించారు. ఇకపై జరిగే సమావే శాలకు జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హ్యాజరయ్యేలా చూడాలని జడ్పి చైర్మన్ అధికా రులను ఆదేశించారు. సమావేశంలో వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, జడ్పి సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బ య్యతోపాటు పలువురు జడ్పిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల వల్ల ప్రతి కుటుంబంపై రూ.5లక్షల అప్పులభారం

## - అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు - పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవుల్లో పెద్దపీట - స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాలు రెపరెపలాడాలి - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల వల్ల ప్రతి కుటు ంబంపై 5లక్షల రూపాయల అప్పులభారం మోపారని అప్పు ల ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర వైపు ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు పరుగులు పెట్టిస్తున్నారని, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవుల్లో పెద్దపీట వేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాలు రెపరెపలాడాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మహమ్మదాబా ద్‌లో బుధవారం జరిగిన మహమ్మదాబాద్ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు కమ్మల నరేష్, డైరెక్టర్లుగా నరసింహులు, చంద్రశేఖర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంక్ ఉమ్మడి జిల్లాల చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ పాల్గొ న్నారు. ముందుగా వారికి మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపాసు లు కాలుస్తూ స్వాగతం పలికారు. మహమ్మదాబాద్ సర్కిల్ నుండి చైతన్య రథంపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునా థ్‌రెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, పాలకవర్గ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి, రాజారెడ్డి, నంజప్ప, నాగేంద్రరెడ్డి, భాస్కర్, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వ ర్‌రెడ్డి, రామాంజీ ,కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలతో పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం ఏర్పా టు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పార్టీలో తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేసినట్లు తెలిపారు. అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లా ల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతినెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు 5 వేల కోట్లకు పైగా పెన్షన్ కోసం దేశంలోనే అత్యధిక రాష్ట్ర బడ్జెట్‌ను దేశంలోనే ఏపి పేద ప్రజల పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 8700 కోట్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో 13వేలు కూటమి ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా 20 వేలు సాయం కింద తొలివిడతగా 7వేల చొప్పున రైతుల ఖాతాలో సుమారు 2347 వేల కోట్ల రూపాయలు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేసిన కమ్మల నరేష్, డైరెక్టర్లు నరసింహులు, చంద్రశేఖర్ లను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునా థ్‌రెడ్డిలు ప్రత్యేక శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి కూటమి నాయకులు మేకల ఈశ్వర్డు, రాజారెడ్డి, రమ ణారెడ్డి, నాగేంద్రరెడ్డి. బోడెప్ప, మండల డీలర్లు శ్రీనివాసులు, ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్, రామాంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉంది కదా అని అహంకారంతో పచ్చ కండువాలు వేసుకొని నాపై మాట్లాడుతున్నారు

## అనంతపురంఅర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి నావల్ల కుంటుపడిందని కొంతమంది ఆరోపణలు చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో పత్రికా విలేకరుల సమావేశంలో అనేక అంశాలు ఆయన మాట్లాడారు. కొంతమంది కొన్ని పత్రికలు, యూట్యూబ్ చానల్స్ లో నాపై అసత్య ప్రచారాలు రాయిస్తున్నారు. కొంతమంది పార్టీ అధికారం వచ్చాక పసుపు కండువా వేసుకొని నాపై మాట్లాడుతారు. పార్టీలో బాధ్యతగా పదవి లో ఉన్న కాబట్టి కొన్ని మాట్లాడలేక పోతున్నాను. ప్రజలు మీకు అవకాశాలు ఇచ్చాక ప్రజలకు సేవ చేయండి నా మీద బురద చల్లే ప్రయత్నం చేయద్దండి...అవే సంస్థ పెట్టిందే దౌర్జన్యాలు అరికట్టెకే పెట్టాను..42 సంవత్సరాలు లేని వ్యక్తులు నాపై మాట్లాడుతున్నారు. వారిని ఎదుర్కోవడం నాకి బాగా తెలుసు. నాపై జరిగే దుష్ప్రచారాల పై సీఎం చంద్రబాబు, లోకేష్ ని కలసి నివేదిక ఇస్తా. నేను నిశ్శబ్దంగా ఉన్న ఇదొక రోజు విప్లవంగా మారుతా. ప్రస్తుత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో భూ కబ్జాలు , అవినీతి చేస్తున్నారు అని నేను ప్రచారం చేస్తున్నట్లు నాపై నిందవేస్తున్నారు. నీచ సంస్కృతి అనంతపురంలో లో వస్తుందని భయపడుతున్న.అనంతపురం లో జరుగుతున్న అన్యాలపై నేను చెబితే పార్టీ కి చెడ్డపేరు వస్తుందని బయటపెట్టడం లేదు. మీరు చేస్తున్న తప్పులను నాపై రుద్దడం మంచిది కాదు మీరు చేస్తున్న అరాచకాలను ఆధారాలు బయట పెడితే మీకు రాజకీయ ఉనికికే ఉండదు. నేను ఏ రోజు ప్రెస్ మీట్ పెట్టలేదు, పార్టీని కాపాడాల్సిన బాధ్యత వుంది కాబట్టే భవిష్యత్ లో మీరు చేస్తున్న అన్యాయలను అడ్డుపడుతా. త్వరలోనే సీఎం చంద్రబాబు, లోకేష్ కి వివరిస్తానని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

# లింగాయత్ సంక్షేమ అభివృద్ధి సంఘం కార్పొరేషన్ చైర్మన్ స్వప్నను సన్మానించిన సచివాలయ ఉద్యోగసంఘం నాయకులు

అనంతపురం ఆగస్టు 13, ప్రభాతవార్త

ఏ.పి. రాష్ట్ర లింగాయత్ సంక్షేమ, అభివృద్ధి సంఘ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన స్వప్నను గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మినారాయణ, సుధాకర్, శివశంకరయ్య, రవికుమార్, నాగిరెడ్డి,పర్వతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వప్నను సన్మానిస్తున్న సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు

